# పొగాకు, గుట్కాలతో దంత సమస్యలు



మాట్లాడుతున్న సిబార్ దంత వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ నారాయణ

సాక్షి

**రేపల్లి, న్యూస్‌లైన్:**దంతవైద్యుల సూచనలు, సలహాలతో దంతాలను కాపాడుకోవాలని సిబార్ దంత వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.నారాయణ చెప్పారు. మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ కె.కృష్ణకుమారి కె.వాసుదేవరావు ఆర్థిక సహకారంతో సిబార్ దంతవైద్యశాల వైద్యబృందంచే శనివారం పట్టణంలోని గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపం, మున్సిపల్ హైస్కూల్లో ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. సభలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నారాయణరావు మాట్లాడుతూఅవగాహనలేకపోవటంతోనేదంత సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని చెప్పారు. పొగాకు, గుట్కాలు నమలటం వల్ల దంతాలు, చిగుళ్లు పాడవుతాయని చెప్పారు. దంత వైద్యులు నవీన్‌కుమార్, సుప్రియ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. ఎంసీఏ ఉపాధ్యక్షుడు వేజళ్ల ప్రకాశరావు,అధ్యక్షురాలుకె.కృష్ణకుమారి, ఐఎంఏ అధ్యక్షుడు ఎన్‌బీ రాజేంద్రప్రసాద్, ప్రబల సుబ్రహ్మణ్యం,కె.వాసుదేవరావు, పి.శ్రీనాథ్, వి.పూర్ణానంద్,ఎల్.సుబ్బారావు,వి.సాంబశివరావులుపాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 7-7-13

# విద్యార్థులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



వైద్య పరీక్షలు చేస్తున్న దంత వైద్యులు

**రేపల్లె:** విద్యార్థులు విద్యతోపాటు ఆరోగ్యంపై అవగాహన పెంచుకున్నప్పుడే ఎలాంటి వ్యాధులు రాకుండా వుంటాయని సిబార్ వైద్యశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.నారాయణ అన్నారు. ఎంసీఏ హాలులో గుంటూరు సిబార్ వైద్యశాల, ఏంసీఏ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దంత శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ దంతాలపై అవగాహన పెంచుకోవాలని, ఉదయం, మధ్యాహ్నం దంతాలను శుభ్ర పర్చుకోవాలన్నారు. అనంతరం పాత పట్టణం మున్సిపల్ ఉన్నత పాఠశాలలోని సుమారు 300 మంది విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలను సిబార్ వైద్యశాలకు చెందిన దంత వైద్యులు నవీన్‌కుమార్, పూర్ణానంద్ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రకాశరావు,ఎన్‌బి రాజేంద్ర ప్రసాద్, సి.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు E-PAPER 7-7-2013

# ఎంసీఏ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

**రేపల్లె, న్యూస్‌టుడే:** ఎంసీఏ ఆధ్వర్యంలో రేపల్లె ఎంసీఏ మందిరం, పాతపట్టణం పురపాలక ఉన్నత పాఠశాలల్లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని పేద విద్యార్థికి ప్రవాసాంధ్రులు వద్దూరి శ్రీనాథ్ రూ. ఐదు వేలు విరాళంగా అందజేసారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ పి.జె.సంపత్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోక్షానందం, సిబార్ దంత వైద్యశాల డైరెక్టర్ డీఎల్ సుబ్బారావు, ఎంసీఏ ప్రతినిధులు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, ఎన్‌బీ రాజేంద్రప్రసాద్, డాక్టర్ వాసుదేవరావు, ప్రబల సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, బ్రహ్మం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.